బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

కామారెడ్డి/బాన్సువాడ టౌన్, జూన్ 15 : డీఎస్పీ ఆదేశాల మేరకు బక్రీద్ పండుగను పురస్కరించుకొని శాంతి కమిటీ సమావేశాన్ని జిల్లా కేంద్రంలోని పోలీసుస్టేషన్‌లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పట్టణంలోని అన్ని మతాలకు చెందిన పెద్దలు, మున్సిపాలిటీ అధికారులు, పోలీసు సిబ్బంది, ఎస్సైలు పాల్గొన్నారని తెలిపారు. బాన్సువాడలోని ఆర్ అండ్‌బీ అతిథి గృహంలో మైనారిటీ పెద్దలతో పట్టణ సీఐ కృష్ణ శాంతికమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ మాట్లాడుతూ.. బక్రీద్ పండుగను పట్టణంలో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఖాలిక్, ముస్లిం పాల్గొన్నారు.

కొనసాగుతున్న మిషన్ భగీరథ సర్వే

బాన్సువాడ రూరల్/కామారెడ్డి రూరల్, జూన్ 15 : మిషన్‌భగీరథ ఇంటింటి కుళాయిల సమగ్ర సర్వేను చేపట్టి, వందశాతం పూర్తి చేయాలని ఎంపీవో సత్యనారాయణరెడ్డి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండలంలోని తాడ్కోల్‌లో పంచాయతీ కార్యదర్శుల బృందం చేపడుతున్న మిషన్‌భగీరథ ఇంటింటి సర్వేను ఆయన శనివారం పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శులు సృజన్‌రెడ్డి, రాజు, రహేలా బేగం, కారోబార్ హన్మాండ్లు తదితరులు ఉన్నారు. కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి, తిమ్మక్‌పల్లి, లింగాయిపల్లి గ్రామాల్లో మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లకు సంబంధించిన వివరాలను కామారెడ్డి మండల ఎంపీవో మల్హరీ సేకరించారు.

కామారెడ్డి రక్తదాతలు దేశానికి ఆదర్శం

కామారెడ్డి/లింగంపేట, జూన్ 15 : ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాల సహకారంతో ఎక్కుసార్లు రక్తదానం చేసిన రక్తదాతలను కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైష్ ఫెడరేషన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీల ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందుప్రియ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కామారెడ్డి రక్తదాతలు దేశానికి ఆదర్శమన్నారు. ఆర్కే విద్యా సంస్థల సీఈవో జైపాల్‌రెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్న, రక్తదాతల సమూహ అధ్యక్షుడు వేద ప్రకాశ్, ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త బాలు, కౌన్సిలర్ సుగుణ, జమీల్, అనిల్, రక్తదాతలు పాల్గొన్నారు. లింగంపేటకు చెందిన యువయాత్ అధ్యక్షుడు బొల్లు శ్రీకాంత్‌ను కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందుప్రియ శనివారం సన్మానించారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా కామారెడ్డిలోని ఆర్‌కే డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 50సార్లు రక్తదానం చేసిన ఆయనతోపాటు 150 రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి రక్తాన్ని సేకరించిన మండలంలోని పర్మళ్ల గ్రామానికి చెందిన శ్రీకాంత్‌రెడ్డి, రాజాగౌడ్‌ను సత్కరించారు.

ఎస్సెస్సీ టాపర్లకు నగదు ప్రోత్సాహకం

దోమకొండ, జూన్ 15 : మండల కేంద్రంలోని గడీ కోట ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ఎస్సెస్సీ టాపర్లకు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. 2023-24 గాను ఎస్సెస్సీ టాపర్లుగా నిలిచిన ఏడుగురు విద్యార్థులకు లక్ష రూపాయల విలువైన నగదు ప్రోత్సాహకాలను అపోలో సీఎస్ఆర్ హెడ్ సుధా జీజార్య, జడ్పీటీసీ తిర్మల్‌గౌడ్ అందజేశారు. కార్యక్రమంలో గడీ కోట ట్రస్ట్ సీనియర్ మేనేజర్ బాబ్జీ, ఐసీడీఎస్ సీడీపీవో రోచిష్మ, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అక్రమంగా మొరం తవ్వకాలు

లక్ష్మీరావులపల్లి శివారులో మొరం తవ్వకాలు జరుపుతున్న దృశ్యం

మాచారెడ్డి, జూన్ 15 : మాచారెడ్డి, పాల్వంచ మండలాలు అక్రమ మొరం తవ్వకాలకు అడ్డాగా మారుతున్నాయి. అర్ధరాత్రి వేళ జోరుగా ట్రాక్టర్లు, టిప్పర్లలో మొరం అక్రమ రవాణా సాగుతున్నది. భవన నిర్మాణ పనులకు మొరం అవసరమైన వారు చట్టబద్ధంగా అనుమతి తీసుకోవాలంటే వాల్టా చట్టం ప్రకారం.. చలాన్ కట్టి రెవెన్యూ అధికారులకు ఇస్తే వారు చూపించిన చోటు నుంచి మొరం తీసుకోవాలి. ఈతతంగం కోసం రెండు మూడు రోజులు ఆఫీసుల చుట్టూ తిరగాల్సి ఉంటుంది. అదే ఈ అక్రమ రవాణాదారులను సంప్రదిస్తే ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండానే తెల్లవారే సరికి అవసరమైన మొరం ఇంటివద్దకు వచ్చి చేరుతుంది.

విచ్చల విడిగా మొరం తవ్వకాలు

మండలంలోని ప్రతి గ్రామంలో అక్రమంగా జేసీబీల సహాయంతో మొరం తవ్వకాలు చేస్తున్నారు. లక్ష్మీరావులపల్లి గ్రామ శివారులోని కామారెడ్డి-సిరిసిల్ల రహదారికి ఆనుకొని ఉన్న స్థలాల్లో జేసీబీ సహాయంతో టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారని, ఈ విషయమై పదుల సంఖ్యలో ఫిర్యాదులు చేసినా రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించారనే

పట్టించుకోని అధికారులు

ఆరోపణలు ఉన్నాయి. ఉమ్మడి మాచారెడ్డి మండలంలో యథేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా, మొరం తవ్వకాలు చేస్తున్నారు. వీటిపైన జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని మండల వాసులు కోరుతున్నారు.

చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు

రాత్రి వేళల్లో టిప్పర్ల ద్వారా పోలీస్ స్టేషన్ ముందు నుంచి వెళ్తున్నా పోలీస్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. కనీసం అనుమతులు ఉన్నాయా లేవా అని ఆపి అడిగిన దాఖలాలు లేవు. అధికారుల కనుసన్నల్లోనే అక్రమ మొరం రవాణా సాగుతున్నదని మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

అక్రమంగా తరలిస్తే చర్యలు తీసుకుంటాం

మండలంలోని ఆయా గ్రామశివారు ప్రాంతాల నుంచి అక్రమంగా మొరం తరలిస్తే చర్యలు తీసుకుంటాం. అనుమతులు లేకుండా మొరం తవ్వకాలు జరిపితే వాహనాలను సీజ్ చేస్తాం.

- శ్వేత, తహసీల్దార్, మాచారెడ్డి

నూతన చట్టాలపై అవగాహన

కామారెడ్డి, జూన్ 15 : జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలోని కోర్టులో విధులు నిర్వహిస్తున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో జిల్లా పోలీసు అధికారులు నూతన నేర చట్టాలపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కొత్త చట్టాల గురించి డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ లక్ష్మీనర్సయ్య వివరించారు. కార్యక్రమంలో అడిషనల్ పీపీలు రాజేశ్ గౌడ్, అశోక్, శివరాం, రమేశ్, నిమ్మ దామోదర్ రెడ్డి, రాజేశ్వరి, సత్యనారాయణ, శేషు, పీపీలు, డీఎస్పీలు నాగేశ్వర్‌రావు, మదన్ లాల్, ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

కామారెడ్డి, జూన్ 15 : ప్రస్తుత విద్యా సంవత్సరంలో జిల్లాలోని ఎస్సీ వసతి గృహాల్లో 1 నుంచి 10వ తరగతి ప్రీమెట్రిక్, ఇంటర్ నుంచి పీజీ, బీఎడ్ వరకు పోస్టుమెట్రిక్ తరగతుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారిణి రజిత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వగ్రామం ఐదు కిలోమీటర్ల పైబడి దూరం ఉన్న వారికి వసతి గృహంలో అవకాశం కల్పిస్తామన్నారు. బోనాఫైడ్, కుల, ఆదాయ, ఆధార్ కార్డు, రెండు పాస్ పోర్టు సైజు ఫొటోలు జతపరిచి ఈ నెల 30లోగా సమర్పించాలని సూచించారు. మరిన్ని వివరాలకు వసతి గృహ సంక్షేమాధికారిని సంప్రదించాలని సూచించారు.

ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా

జుక్కల్‌లోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

బాన్సువాడ, జూన్ 15 : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో పేదలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జుక్కల్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు సురేశ్ గోండ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన గృహజ్యోతి అమలులో అధికారుల నిర్లక్ష్యంతో ఒక్క జుక్కల్‌లోనే 300 కుటుంబలకు సంబంధించి ఆన్‌లైన్‌లో రికార్డ్ లేదన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీల్లో గృహజ్యోతి, రూ.500లకే గ్యాస్ సిలిండర్, బియ్యం కార్డు తదితర హామీలు అమలు కాలేదన్నారు. అనంతరం సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు ఆజయ్‌కుమార్ మాట్లాడుతూ.. జుక్కల్‌తోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో విద్యుత్ అధికారుల ఒత్తిడి పెరిగిందని మండిపడ్డారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు షేక్ ఫిర్దోస్, ఫారూఖ్, లబ్ధిదారులు లక్ష్మణ్, గుండు పటేల్, సాయవ్వ, నారాయణ ఉన్నారు.

సెవెన్ హార్ట్స్ ఎన్జీవో ఆధ్వర్యంలో సీడ్ బాల్స్ తయారీ

సీడ్‌బాల్స్ తయారు చేస్తున్న ఎన్జీవో ప్రతినిధులు

కామారెడ్డి రూరల్, జూన్ 15 : కామారెడ్డి మండలంలో ప్రముఖ సేవా సంస్థ సెవెన్ హార్ట్స్ ఎన్జీవో ఆధ్వర్యంలో చిన్న మల్లారెడ్డి గ్రామంలో సీడ్ బాల్స్ తయారు చేశారు. కార్యక్రమంలో ఎన్జీవో ఫౌండర్ జీవన్ నాయక్ పాల్గొని సీడ్ బాల్స్ తయారీ గురించి వివరించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని సీడ్ బాల్స్ తయారు చేసినట్లు చెప్పారు. త్వరలో ఈ సీడ్ బాల్స్ ను అటవీ ప్రాంతంలో వేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎన్జీవో ప్రతినిధులు పవన్ కళ్యాణ్, మౌనిక, సమీన, పూజ, శ్రీను, మహిళలు పాల్గొన్నారు.

బెట్టింగ్‌కు చేసిన అప్పు తీర్చేందుకే వృద్ధురాలి హత్య

విలేకరులతో మాట్లాడుతున్న పట్టణ సీఐ కృష్ణ

బాన్సువాడ, జూన్ 15 : ఆన్‌లైన్‌లో బెట్టింగుల కోసం చేసిన అప్పులు తీర్చడానికే వృద్ధురాలిని సాయిబాబా అనే యువకుడు హత్య చేశాడని పట్టణ సీఐ కృష్ణ తెలిపారు. బాన్సువాడ డీఎస్పీ కార్యాలయంలో శనివారం పట్టణ సీఐ వివరాలను వెల్లడించారు. ఈ నెల 12న తెల్లవారు జామున పట్టణంలోని తాడ్కోల్ శివారులో ఉన్న డబుల్ బెడ్ రూమ్ కాలనీలో ఉప్పరి సాయవ్వ (72) ఒంటరిగా జీవిస్తున్నదని తెలిపారు. వృద్ధురాలి మెడలో ఉన్న బంగారు నగలను చూసి అప్పులు తీరుతాయని సాయిబాబా ఈ ఘాతుకానికి పాల్పడినట్లు నిర్ధారించామని తెలిపారు. క్లూస్ టీం సహాయంలో ఆధారాలు సేకరించామన్నారు. అనంతరం వృద్ధురాలి ఫోన్‌కాల్ డాటా రికార్డును పరిశీలించామని, 11తేదీన అర్ధరాత్రి 12.30 గంటలకు చివరి ఫోన్‌కాల్ నిందితుడి

వివరాలు వెల్లడించిన పట్టణ సీఐ కృష్ణ

ఫోన్ నుంచి వచ్చిందని తెలిపారు. శుక్రవారం తాడ్కోల్ చౌరస్తా వద్ద నిందితుడు సాయిబాబాను అదుపులోకి తీసుకొని, తమదైన శైలిలో విచారించామన్నారు. ఆన్‌లైన్‌లో బెట్టింగ్ కోసం చేసిన అప్పులు తీర్చలేక వృద్ధురాలి మెడలో ఉన్న బంగారు నగలను దోచుకోవాలనే ఉద్దేశంతో వృద్ధురాలిని హత్య చేసినట్లు అంగీకరించాడని సీఐ వివరించారు. నిందితుడి నుంచి కత్తి, బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. శనివారం నిందితుడిని కోర్టులో హాజరు పర్చి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. వృద్ధురాలి హత్య కేసును బాన్సువాడ పట్టణ సీఐ ఆధ్వర్యంలో చాకచక్యంగా ఛేదించిన టీం హెడ్ కానిస్టేబుల్ సతీశ్, అశోక్, మోతీలాల్, హోంగార్డు సయ్యద్ మూసా, హిమాద్రిని డీఎస్పీ సత్యనారాయణగౌడ్ అభినందించారు.

లేఅవుట్ ప్లాన్లను పరిశీలించాలి

కామారెడ్డి, జూన్ 15 : పట్టణంలో వివిధ లేఅవుట్ ప్లాన్లను పరిశీలించి, వాటిపై వివరణాత్మక విచారణ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ, జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌కు కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కామారెడ్డిలోని జన్మభూమి రోడ్‌లో ఉన్న 80 అడుగులు ఆక్రమించారని, ప్రస్తుతం 60 అడుగుల రోడ్డు మాత్రమే రవాణాకు వినియోగిస్తున్నారని, 20 అడుగుల స్థలాన్ని కాంపౌండ్‌కు వినియోగిస్తున్నారని తెలిపారు. ఆర్‌అండ్‌బీ శాఖకు చెందిన పాత బస్టాండ్ స్థలం 40 శాతం భూమిని పూర్తిగా ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించుకొని వాణిజ్య సముదాయాలు, ఇతర నిర్మాణాలు చేపట్టారని చెప్పారు. కలెక్టర్ కార్యాలయం వెనుక 25 ఎకరాల విస్తీర్ణంలో వివిధ లేఅవుట్లలో పలువురు వ్యక్తులు 150 కోట్ల రూపాయల విలువైన భూమిని ఆక్రమించారని, విచారణ చేపట్టాలన్నారు. వాటి విలువ ప్రస్తుతం రూ.300 కోట్ల నుంచి రూ.400 కోట్లు ఉందని అన్నారు. పట్టణంలోని గంజ్ పక్కన రెండు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమంగా ఆక్రమించారని, దీని విలువ రూ.30 కోట్లు ఉందన్నారు. ఇలా పట్టణంలో సుమారు 200 కంటే ఎక్కువ లేఅవుట్లు బహిరంగ ప్రదేశాలను ఆక్రమించారని, వివరణాత్మక విచారణ జరిపి, అవసరమైన చర్యలు తీసుకోవలని కోరారు.

వీధి కుక్కల దాడిలో ఐదుగురికి గాయాలు

నాగిరెడ్డిపేట, జూన్ 15 : మండల కేంద్రం గోపాల్‌పేటలో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న పలువురిపై వీధి కుక్కలు దాడిచేసి గాయపరిచాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గోపాల్‌పేటకు చెందిన పౌల్‌కు శుక్రవారం రాత్రి కుక్కలు తీవ్రంగా గాయపరిచాయి. చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఆయనతోపాటు మరో ముగ్గురిని గాయపరిచాయి. శనివారం ఉదయం మెదక్ జిల్లా బూర్గుపల్లికి చెందిన బుజ్జమ్మ గోపాల్‌పేట బస్టాండ్ సమీపంలో ఆటోల వద్ద నిలబడి ఉండగా.. కుక్క దాడి చేసి గాయపరిచింది. అక్కడ ఉన్న వారు కుక్కను వెళ్లగొట్టారు. గ్రామ శివారులో మాంసం వ్యర్థాలు వేయడంతో అక్కడే కుక్కలు ఉంటున్నాయని, రాత్రి వేళలో ఆ ప్రాంతం మీదుగా శెట్పల్లి సంగారెడ్డి, గోలిలింగాల, వదల్పర్తి గ్రామాలకు వెళ్లాలంటే భయపడాల్సి వస్తుందని స్థానికులు వాపోతున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది స్పందించి కుక్కల బెడదను నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

ఎల్లారెడ్డి రూరల్/ రామారెడ్డి, జూన్ 15: ఎల్లారెడ్డిలోని ఎర్రమన్నుకుచ్చ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వార్డు కౌన్సిలర్ అల్లం శ్రీనివాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందేలా చూడాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజమణి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు. రామారెడ్డి బాలికల పాఠశాల విద్యార్థినులకు ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్య పుస్తకాలు, నోటు బుక్కులను ఎంపీటీసీ తుపాకుల రజితా రాజేందర్‌గౌడ్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం మురళి, ఎస్ఎంసీ చైర్‌పర్సన్ నాగలక్ష్మి, ఉపాధ్యాయులు బాల్‌రాజు, మురళీగౌడ్, దేవీప్రసాద్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల సామాజిక తనిఖీ

నిజాంసాగర్, జూన్ 15: మహ్మద్‌నగర్ మండలంలోని కోమలంచ గ్రామంలో శనివారం ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్పీ బి.రజిత మాట్లాడుతూ.. ఒకటి ఏప్రిల్ 2023వ తేదీ నుంచి 31 మార్చి 2024వరకు రూ.21.23లక్షల ఉపాధి పనులు చేపట్టారన్నారు. ఇందులో రూ.ఏడు లక్షల విలువైన పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో విజయ్, శంకర్, నాగభూషణం గౌడ్, ఖాలిక్ తదితరులు పాల్గొన్నారు.

'కుంటలను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి'



ఆర్డీవో ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

ఎల్లారెడ్డి రూరల్, జూన్ 15: ఎల్లారెడ్డి పట్టణ శివారులోని రాజులకుంట, నాగన్నకుంటను అక్రమంగా కబ్జా చేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ పట్టణానికి చెందిన పలువురు రైతులు ఆర్డీవో మన్నె ప్రభాకర్, తహసీల్దార్ మహేందర్, నీటిపారుదల డీఈ వెంకటేశ్వర్లు, ఎస్సై మహేశ్‌కు శనివారం వేర్వేరుగా వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎల్లారెడ్డి శివారులోని రాజుల కుంట సర్వే నంబర్ 1411, నాగన్నకుంటను కొంత మంది కబ్జా చేశారని తెలిపారు. దీంతో ఆయకట్టు రైతుల పొలాలకు నీళ్లు రావడం లేదన్నారు. కబ్జా చేయడంతో కుంటల్లో నీరు నిండుగా చేరడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. సర్వే నిర్వహించి అక్రమంగా కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతులు సల్లరాంచందర్, ఆకుల శ్రీను, విద్యా రవికుమార్, కురుమ పోచయ్య, సాయిలు, ఎల్లవ్వ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఫిట్‌నెస్ లేని బస్సులను నడిపితే చర్యలు

బస్సు ధ్రువపత్రాలు పరిశీలిస్తున్న ఏఎంవీఐ భిక్షపతి

ఎల్లారెడ్డి రూరల్, జూన్ 15: ఫిట్‌నెస్ లేని బస్సులను నడిపే స్కూల్ యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అసిస్టెంట్ మోటార్‌వెహికల్ ఇన్‌స్పెక్టర్ భిక్షపతి హెచ్చరించారు. శనివారం ఎల్లారెడ్డి పట్టణంలోని జీవదాన్, కృష్ణవేణి, బ్రిలియంట్, రేణుకా హైస్కూల్‌కు చెందిన బస్సులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలు నడిపే వాహనాలకు ఫిట్‌నెస్, పర్మిట్, టాక్స్ సర్టిఫికెట్లు, వాహనాలు నడిపే డ్రైవర్ల వద్ద లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. అన్ని ధ్రువపత్రాలు డ్రైవర్ వద్ద ఉంచుకోవాలని లేదంటే కేసులు తప్పవని హెచ్చరించారు.

ముదిరాజ్‌సంఘం జప్తిజాన్కంపల్లి గ్రామ కార్యవర్గం ఎన్నిక

నాగిరెడ్డిపేట, జూన్ 15: మండలంలోని జప్తిజాన్కంపల్లి గ్రామ ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మల్లేశ్, ఉపాధ్యక్షుడిగా రాములు, ప్రధాన కార్యదర్శిగా కోరబోయిన సంగమేశ్వర్, సహాయ కార్యదర్శిగా జోడు సురేశ్, కోశాధికారిగా నామ వెంకట్‌రాములు, సభ్యులుగా దేశబోయిన బాలయ్య, సాయిలు, ముత్యం, నవీన్‌ల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు.

నిద్దురపోతున్న నిఘా నేత్రం



బిచ్కుందలోని అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు

- బిచ్కుందలో పనిచేయని సీసీ కెమెరాలు
- మరమ్మతులు కరువు..
- చేతివాటం ప్రదర్శిస్తున్న దుండగులు
- పట్టించుకోని పోలీసులు

బిచ్కుంద, జూన్ 15: నిఘా నేత్రం నిద్దురపోతున్నది.. సీసీ కెమెరాలు పనిచేయడం లేదు.. దీంతో తరచూ దొంగతనాలు జరుగుతున్నాయి.. అయినా పోలీసులు పట్టించుకోవడం లేదని మండల కేంద్రం బిచ్కుంద ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని ఉన్నతాధికారులు చెబుతున్నప్పటికీ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో ఒక్కటి కూడా పనిచేయడం లేదు. సీసీ కెమెరాల నిర్వహణపై పోలీసు శాఖ వారు పట్టించుకోవడం లేదని, వాటికి మరమ్మతులు చేయించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బిచ్కుందలోని శివాజీ చౌక్, అంబేద్కర్ చౌరస్తా, బస్టాండ్, గాంధీచౌక్ తదితర ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటుచేశారు. వాటి నిర్వహణ విషయంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో సీసీ కెమెరాల సహాయంలో పలు నేరాల్లో నిందితులను పోలీసులు గుర్తించారు. కానీ ప్రస్తుతం అవి పనిచేయకపోవడంతో నేరాలు పెరుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. గత నెలలో రుద్రూర్ గ్రామానికి చెందిన వ్యక్తి బిచ్కుందలోని బంధువుల ఇంటి ఎదుట రాత్రి వేళలో బైక్ నిలిపాడు. ఉదయం లేచి చూసేవరకు బైక్ కనిపించలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేసినా.. ఇప్పటి వరకు దాని ఆచూకీ లభించలేదు. బిచ్కుంద హనుమాన్ ఆలయానికి చెందిన ఆవులను గుర్తు తెలియని దుండగులు ఇన్నోవా కారు వారంలో రెండు సార్లు అపహరించుకుపోయారు. ఈ విషయమై రైతులు పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి నిఘా నేత్రాలు(సీసీ కెమెరాలు) పనిచేసేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★Corel Draw Photo Shop Designer M/F Sal: 20K, Office Clerk Female Calculation & Receptionist Sal: 15K, 2 No's Marketing Executives (Male) Sal: 18K. Near RTC X-Road, Pillar No. 34 & 35. 9849003504.
NT-97639-All

REAL ESTATE

★హైదరాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి, కోదాడ పరిసర ప్రాంతాలలో స్థలాలు, పొలాలు, ప్లాట్స్ అమ్మాలన్నా, కొనాలన్నా & డెవలప్ చేసి ఇవ్వాలన్నా సంప్ర: 9133915599, 7995912999.
NT-16-All

PLOTS for SALE
Peram
దుండిగల్ ORR ప్రక్కన HMDA, RERA Approval కలిగి ఉన్న బల్లు కట్టుకోవడానికి అనువైన లేఅవుట్ ప్లాట్లు అమ్మకానికి కలవు.
బ్యాంక్ లోన్ సదుపాయం కలదు.
గమనిక: ఈ లేఅవుట్ చుట్టుప్రక్కల గేటెడ్ కమ్యూనిటీ హౌసింగ్, విల్లాస్ ఉన్నవి. మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
Trendz apartments, Gachhibowli
9849 162 168

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే, ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 100/- మాత్రమే
GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పండుగలు శాంతియుతంగా

జరుపుకోవాలి

రామారెడ్డి, జూన్ 15: మండల ప్రజలు పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని ఏఎస్సై రవీందర్ సూచించారు. మండలంలోని పలు గ్రామాల యువకులతో రామారెడ్డి పోలీస్‌స్టేషన్‌లో శనివారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్సై మాట్లాడుతూ.. పండుగలను సోదరభావంతో జరుపుకోవాలన్నారు. సమావేశంలో ఏఎస్సై సుహాసిని, జమ్మేదార్ రాజన్న, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఈద్గా వద్ద ఏర్పాట్ల పరిశీలన

నాగిరెడ్డిపేట, జూన్ 15: మండల కేంద్రం గోపాల్‌పేటలో ఈద్గా వద్ద బక్రీద్ పండుగ సందర్భంగా ఏర్పాట్లను పంచాయతీ కార్యదర్శి కిష్టయ్య శనివారం పరిశీలించారు. స్థలం చదును చేయడంతోపాటు నీటిసౌకర్యం, టెంట్ల ఏర్పాట్లపై ముస్లిములతో చర్చించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు చేయిస్తామన్నారు. ఆయనవెంట కో-ఆప్షన్ సభ్యుడు షాహిద్, బాషుమియా, షాబుద్దీన్ ఉన్నారు.

హైవేపై రోడ్డు ప్రమాదం.. ఇద్దరు దుర్మరణం